ఘనంగా దసరా వేడుకలు

- శమీ పూజలో పాల్గొన్న ఎమ్మెల్యేలు
- రావన దహనంలో పాల్గొన్న ప్రజలు
- దుర్గామాతకు భక్తుల పూజలు
- అలయ్..బలయ్ చెప్పుకున్న జనం

మేడ్చల్, మల్కాజిగిరి, ఉప్పల్ నియోజకవర్గాల పరిధిలో దసరా వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి. ఈ సందర్భంగా ఆయా ప్రాంతాల్లో రావణ దహనం,శమీపూజ కార్యక్రమాలు నిర్వహించారు. అదేవిధంగా ఆయా మండపాల్లో ఏర్పాటు చేసిన దుర్గామాతకు భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అమ్మవారిని నిమజ్జనం చేశారు. దసరా వేడుకల్లో ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డి, మల్లారెడ్డి, లక్ష్మారెడ్డి పాల్గొన్నారు. ఎమ్మెల్యేను కలిసి పలువురు నాయకుల పండుగ శుభాకాంక్షలు తెలిపారు.

ఘట్‌కేసర్: పోచారం మున్సిపాలిటీ సంస్కృతి టౌన్‌షిప్‌లో దుర్గామాతకు పూజలు నిర్వహిస్తున్న టౌన్‌షిప్ వాసులు

మేడ్చల్ పట్టణంలోని గడిమైసమ్మ తల్లి ఆలయంలో ప్రతిష్ఠించిన దుర్గామాత విగ్రహ నిమజ్జనంలో పాల్గొన్న దుర్గామాత మాలధారులు, భక్తులు

శామీర్‌పేట శ్రీదుర్గా విగ్నేశ్ యూత్ అసోసియేషన్ ఏర్పాటు చేసిన అమ్మవారి మండపంలో అమ్మవారి లడ్డూను దేశబోయిన వెంకటేశ్ రూ.1 లక్షా 50 వేలకు లడ్డూను కైవసం చేసుకున్నారు.

కీసరలో దసరా పండుగ సందర్భంగా జెండాను ఆవిష్కరిస్తున్న రామిడి ప్రభాకర్‌రెడ్డి

ఘట్‌కేసర్ మున్సిపాలిటీ ఏదులాబాద్‌లో రావణదహనం కార్యక్రమంలో పాల్గొన్న గ్రామస్తులు


ఉప్పల్: ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డిని దసరా పండుగ సందర్భంగా చిల్కానగర్ కార్పొరేటర్ బన్నాల గీతాప్రవీణ్ ముదిరాజ్, కలిసి శాలువాతో సత్కరించి, శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు బన్నాల ప్రవీణ్ పాల్గొన్నారు.


నేరేడ్‌మెట్:వినాయకనగర్ డివిజన్ డైట్ కళాశాలలో శ్రీ కళాభారతి కల్చరల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రావణమేళా కార్యక్రమంలో ఎమ్మెల్యే మర్రి

మేడ్చల్ : దసరా సందర్భంగా ఎమ్మెల్యే మల్లారెడ్డిని క్యాంపు కార్యాలయంలో కలిసి శుభాకాంక్షలు చెపుతున్న బీఆర్ఎస్ నేతలు రాజమల్లారెడ్డి, భాగ్యారెడ్డి తదితరులు

ఉప్పల్: బీఆర్ఎస్ మల్కాజిగిరి పార్లమెంట్ ఇన్‌చార్జి రాగిడి లక్ష్మారెడ్డిని పలువురు బీఆర్ఎస్ నేతలు కలిసి దసరా శుభాకాంక్షలు తెలియజేసి, శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు మోహన్, మధుసూదన్‌రెడ్డి, రవీందర్, పాపిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

కాప్రా డివిజన్‌లో శ్రీప్రసన్నాంజనేయస్వామి ఆలయంలోని శమీవృక్షం వద్ద జమ్మి ఆకులను సేకరిస్తున్న భక్తులు

కీసరగుట్ట ఆలయంలో శమీపూజలో పాల్గొన్న భక్తులు

ఉప్పల్: అలాయ్ బలాయ్‌లో చిలుకానగర్‌పద్మశాలి సంఘం ప్రతినిధులు

రామంతాపూర్‌లో రావణ దహనం కార్యక్రమంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే ఎన్వీఎస్ఎస్ ప్రభాకర్

చీర్యాల్ శ్రీ లక్ష్మీనర్సింహస్వామి ఆలయంలో శమీపూజలో పాల్గొన్న ఆలయ చైర్మన్ లక్ష్మీనారాయణగౌడ్,భక్తులు

నేరేడ్‌మెట్‌లో దసరా వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి కార్పొరేటర్లు రాజ్యలక్ష్మి, శ్రవణ్ తదితరులు

ఎల్లమ్మ కల్యాణానికి ఈటలకు ఆహ్వానం

శామీర్‌పేట: శామీర్‌పేటలో ఈనెల 14 నుంచి 16 వరకు నిర్వహించనున్న రేణుకాఎల్లమ్మ కల్యాణానికి ఎంపీ ఈటల రాజేందర్, ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డిని ఆదివారం కలిసి ఆహ్వాన పత్రికను అందజేస్తున్న శామీర్‌పేట గౌడ సంఘం నాయకులు.

ఆలయ నిర్మాణానికి శంకుస్థాపన


ఆలయ శంకుస్థాపన కార్యక్రమంలో ఎంపీ ఈటల, ఎమ్మెల్యే బండారి, మాజీ ఎమ్మెల్యే బేతి

ఉప్పల్, అక్టోబర్ 13 : చిలుకేశ్వర ఆంజనేయస్వామి దేవస్థానం హరిహర క్షేత్రం మూల విరాట్టు శంకుస్థాపన కార్యక్రమం వైభవంగా నిర్వహించారు. చిల్కానగర్‌లోని ఆలయ ప్రాంగణంలో బ్రాహ్మణోత్తములచే శంకుస్థాపన, ఉపాలయాల యంత్ర పతిష్ఠ కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమానికి ఎంపీ ఈటల రాజేందర్, ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, మాజీ ఎమ్మెల్యే బేతి సుభాష్‌రెడ్డి, చిల్కానగర్ కార్పొరేటర్, జీహెచ్ఎంసీ స్టాండింగ్ కమిటీ సభ్యులు బన్నాల గీతాప్రవీణ్ ముదిరాజ్, ఉప్పల్ మున్సిపల్ మాజీ చైర్మన్ మేకల శివారెడ్డి హాజరైనారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ ప్రతినిధులతో కలిసి ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో ప్రవీణ్, ఆలయ కమిటీ అధ్యక్షులు కృష్ణ, కమిటీ ప్రముఖులు గోనె శ్రీకాంత్, బూర్గుల రమేష్, దేవసాని బాలచందర్, జెల్లి మోహన్, బలరాం, తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా శ్రీదేవిభూదేవి సమేత శ్రీనివాసుడి కల్యాణం

శ్రీనివాసుడి కల్యాణోత్సవ వేడుకలు

నేరేడ్‌మెట్, అక్టోబర్ 13 : ఆనంద్‌బాగ్ చౌరస్తాలోని శ్రీ లక్ష్మీవేంకటేశ్వర స్వామి ఆలయంలో శ్రీదేవి, భూదేవి సమేత శ్రీనివాసుడి కల్యాణం ఆదివారం వైభవంగా నిర్వహించారు. ఆలయ ప్రధాన అర్చకులు ముడుంబై వెంకటరమణా చార్యులు, అర్చకులు తులసి వెంకటరమణా చార్యులు ఉత్సవమూర్తులను పట్టువస్త్రాలతో సర్వాంగ సుందరంగా అలంకరించి, మేళ తాళాలు, భాజా భజంత్రీలు, వేదపండితుల మంత్రోత్సారణ నడుమ స్వామివారి కల్యాణాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కాల్యాణోత్సవంలో 18 జంటలు పాల్గొన్నారు.

బంగారుమైసమ్మ ఆలయ పునఃనిర్మాణానికి భూమిపూజ

కీసర, అక్టోబర్ 13: కీసరలోని బంగారుమైసమ్మ ఆలయ పునఃనిర్మాణంలో భాగంగా శనివారం భూమి పూజ నిర్వహించారు. ఆలయ కమిటీ చైర్మన్ యాదగిరి, ప్రధానకార్యదర్శి కుంటోల్ల సత్యనారాయణ, కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో భూమి కార్యక్రమాన్ని నిర్వహించారు.

భూమి పూజలో పాల్గొన్న ఆలయ కమిటీ, స్థానిక నేతలు

కేంద్రప్రభుత్వ వైఖరితోనే ప్రొఫెసర్ సాయిబాబా మృతి

దుండిగల్/జగద్గిరిగుట్ట, అక్టోబర్13:నిరంకుశ మతోన్మాద పాలన వల్లనే ప్రొఫెసర్ సాయిబాబా అకాల మరణం చెందారని, ఆయన చావుకు కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం పూర్తి బాధ్యత వహించాలని సీపీఎం పార్టీ కుత్బుల్లాపూర్ మండల కమిటీ ప్రధాన కార్యదర్శి కీలుకాని లక్ష్మణ్ అన్నారు. ప్రొఫెసర్ సాయిబాబా మృతి నిమ్స్‌లో ఈనెల 12న తుదిశ్వాస విడిచిన నేపథ్యంలో ఆదివారం షాపూర్ నగర్‌లోని సీపీఎం మండల కమిటీ ఆధ్వర్యంలో ఆయన చిత్రపటానికి పూలమాళలు వేసి నివాళులర్పించారు.

కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు అంజయ్య, స్వాతి, సత్యం, దేవదానం, జాకీర్, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

– జగద్గిరిగుట్ట : నమ్మిన సిద్ధాంతాలు, ప్రజాసమస్యలపై పోరాడిన ప్రొ.సాయిబాబా జీవితం గొప్పదని సీపీఐ నేతలు అన్నారు. ఉస్మానియాలో చికిత్స పొందుతూ మృతి చెందిన ఆయనకు ఆదివారం జగద్గిరిగుట్టలో నివాళులర్పించారు. శరీరం సహకరించని వైకల్యంలోనూ ఉన్నత విద్య, బోధనా వృత్తితోపాటు ప్రజాసమస్యలపై పోరాడారని కొనియాడారు. సుదీర్ఘకాలం జైలులో ఉంచడంతోనే ఆయన అనారోగ్యంతో చనిపోయాడన్నారు. సమస్యలపై ఉద్యమించేవారిని వేధించడం తగదన్నారు.


జగద్గిరిగుట్ట : జగద్గిరిగుట్టలో సాయిబాబా చిత్రపటానికి నివాళులర్పిస్తున్న సీపీఐ నేతలు

ఆకట్టుకున్న సాంస్కృతిక ప్రదర్శనలు

మాదాపూర్‌లోని శిల్పారామంలో బతుకమ్మ, దసరా, సారీస్ ఆఫ్ ఇండియా ఉత్సవాలు సందడిగా సాగాయి. దసరా ఉత్సవాలలో భాగంగా శనివారం శిల్పారామం ప్రత్యేక అధికారి జీ కిషన్ రావు సందర్శకులతో కలిసి జమ్మి పూజ నిర్వహించారు. అనంతరం జరిగిన సాంస్కృతిక ప్రదర్శనలు సందర్శకులను ఆకట్టుకున్నాయి. ప్రముఖ కూచిపూడి నాట్య గురువులు అభినయ వాణి నృత్యానికేతన్ నిర్వాహకులు బాల త్రిపురసుందరి శిష్య బృందం ప్రదర్శించిన 'నవదుర్గ' నృత్య ప్రదర్శనలు, అజయ్ చక్రవర్తి బృందం ప్రదర్శించిన 'మహిషాసుర మర్దిని' నృత్యరూపకాలు ప్రత్యేకంగా ఆకట్టుకున్నాయి. – కొండాపూర్, అక్టోబర్ 13

ఆధ్యాత్మికతతో పాటు సేవా కార్యక్రమాలకు పెద్దపీట

అల్లాపూర్,అక్టోబర్13:శ్రీశృంగేరి శారద పీఠం జగద్గురు ఆదేశానుసారం ఆధ్యాత్మిక కార్యక్రమాలతోపాటు సేవా కార్యక్రమాలకు కూడా పెద్దపీట వేస్తున్నామని మోతీనగర్ శ్రీశృంగేరి శారద శంకమఠం ధర్మకర్త సీఎస్ఆర్‌మూర్తి పేర్కొన్నారు. సువర్ణ భారతి మహోత్సవం సందర్భంగా శంకర మఠం ఆవరణలో అర్హులైన 14 మంది పేద విద్యార్థులకు రూ.6 నుంచి రూ.25వేల చొప్పున మొత్తం రూ.2లక్షల స్కాలర్‌షిప్‌లు అందించామని తెలిపారు.ఈ సందర్భంగా సీఎస్ఆర్‌మూర్తి మాట్లాడుతూ.. శ్రీ శృంగేరి శారద పీఠం ఆధ్యాత్మిక కార్యక్రమాలతోపాటు అర్హులైన పేదలకు పలు సేకార్యక్రమాలు నిర్వహిస్తోంది. అదే తరహాలో శారద పీఠం జగద్గురు ఆదేశానుసారం మోతీనగర్ శృంగేరి మఠంలో కూడా గత ఆరు నెలలుగా పలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. పేద ప్రజలకు ఉచిత వైద్య శిబిరం,వేద పాఠశాలకు రూ.లక్ష ఆర్థిక సాయం, ఇప్పుడు విద్యార్థులకు రూ.2లక్షల విరాళం అందించామన్నారు.

విద్యార్థులకు స్కాలర్‌షిప్‌లను అందజేస్తున్న సీఎస్ఆర్ మూర్తి

మధుసూదనాచారికి అభినందనలు

మల్కాజిగిరి: రాష్ట్ర శాసన మండలిలో ప్రతిపక్ష నాయకుడిగా బాధ్యతలు స్వీకరించిన మధుసూదనాచారిని అభినందిస్తున్న ఎంబీసీ మాజీ చైర్మన్ నందికంటి శ్రీధర్

త్రోబాల్ అంతర్జాతీయ వేదికపై మేడ్చల్ విద్యార్థి ప్రతిభ

మేడ్చల్, అక్టోబరు 13 : త్రోబాల్ అంతర్జాతీయ స్థాయి పోటీలకు మేడ్చల్ విద్యార్థిని ఎంపిక కావడంతో పాటు తనదైన పాత్ర పోషించి, జట్టు గెలుపునకు కృషి చేసింది. మేడ్చల్ పట్టణంలోని రైల్వేస్టేషన్ ప్రాంతంలో నివాసం ఉండే కత్తి కుమార్ కూతురు కత్తి ప్రసన్నకుమారి గుండ్లపోచంపల్లి కండ్లకోయలో ఉన్న సీఎంఆర్ కళాశాలలో చివరి సంవత్సరం చదువుతుంది. ఆమె థాయిలాండ్‌లోని బ్యాంకాక్‌లో జరిగిన అంతర్జాతీయ త్రోబాల్ పోటీల్లో దేశం తరుపున పాల్గొన్న జట్టులో పాల్గొన్నారు. జట్టు మొదటి స్థానంలో నిలవడంతో తనదైన పాత్ర పోషించారు. అంతర్జాతీయ పోటీల్లో ప్రతిభ చూపిన ఆమెను పట్టణ ప్రజలతో పాటు కళాశాల అధ్యాపకులు ప్రత్యేక అభినందనలు తెలిపారు.

కత్తి ప్రసన్నకుమారి

హనుమాన్ విగ్రహ నిర్మాణ సంకల్ప పూజ

ఉప్పల్,అక్టోబర్ 13 : చర్లపల్లి డివిజన్ కుషాయిగూడలోని బస్టాండ్‌లో భారీ హనుమాన్ విగ్రహ నిర్మాణ పనులను ఆదివారం ప్రారంభించారు. హనుమాన్ విగ్రహ ప్రతిష్ఠాపన కార్యక్రమంలో భాగంగా కుషాయిగూడ గ్రామస్తులు సామూహిక ధ్వజారోహణం, హనుమాన్ చాలీసా పారాయణం, హనుమాన్ విగ్రహ నిర్మాణ సంకల్పం, ప్రతిజ్ఞ, ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో కుషాయిగూడ సంక్షేమ సంఘం అధ్యక్ష, కార్యదర్శులు సోమశేఖర్‌రెడ్డి, చక్రపాణిగౌడ్, మాజీ కార్పొరేటర్ ధన్‌పాల్ రెడ్డి, భజరంగ్‌ధళ్ ప్రతినిధి ప్రభాకర్, నాయకులు పాల్గొన్నారు.

పూజల్లో పాల్గొన్న కుషాయిగూడ వాసులు, నాయకులు